# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారి



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం సిద్దిపేట జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె రవీందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాపకుల చే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రిజిస్టర్లను తనిఖీ చేసి, విద్యార్థుల యొక్క రిజిస్ట్రేషన్లు త్వరగా పూర్తిచేసి , హాజరు శాతం పెంచాలని అధ్యాపకులకు సూచించారు. కళాశాలలో ప్రతి క్లాస్ రూమ్ లో ఈ సంవత్సరం నుండి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు , విద్యార్థిని విద్యార్థులకు ఫేస్ రికగ్నేషన్ సిస్టం ద్వారా హాజరు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్య సమీక్ష మరియు సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఏ దేవ స్వామి, ఏజీఎంసి , కే సదానందం , కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండలంలోని వివిధ గ్రామాలలో బెజ్జంకి, ఎల్లంపల్లి, దేవక్కపల్లి, తలారి వానిపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన, మృతుల కుటుంబ సభ్యులను కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వారిని పరామర్శించి , మృతులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాసరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కర వేణి పోచయ్య, ఆలయ కమిటీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్, నాయకులు బైర సంతోష్ , పులి సంతోష్, గూడెల్లి శ్రీకాంత్, మచ్చ కుమార్, మచ్చ రాజేశం, కోరు కంటి రాములు, కర్రావుల సందీప్, నవీన్, మహమ్మద్ సాదిక్, శీలం నరసయ్య, బొనగం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా అంజన్నకు 'ఆకుపూజ'

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీన రసింహస్వామి దేవస్థానంలో ఆలయ క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామికి 'ఆకుపూజ' ను ఆలయ అర్చకులు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. కొండపైన విష్ణుపుష్కరిణి పక్కన ఉన్న హనుమాన్ టెంపుల్ లో ఆంజనేయస్వామి మూలవిరాట్ ను.. పవిత్ర జలంతో శుద్ధి చేసి మన్యసూక్త పారాయణాలతో అభిషేకం చేశారు. సింధూరంతో పాటు పలు రకాల సుగంధ ద్రవ్యాలు, ప్రత్యేకంగా తెప్పించిన పూలు, తమలపాకులతో హనుమంతుడని అందంగా అలంకరించి ఆకుపూజ నిర్వహించారు. అనంతరం స్వామివారికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటిపండ్లను నైవేద్యంగా సమర్పించి భక్తులకు పంపిణీ చేశారు. మరోవైపు ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపుసేవతో ముగిశాయి. ఇక భక్తులు జరిపించిన పలు రకాల పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా మంగళవారం ఆలయానికి రూ.23,36,360 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

# బచ్చన్నపేటలో పాలసీతలీకరణ కేంద్రం

**ప్రారంభించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



జనగామ : జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో రైతులకు పాల ఉత్పత్తిదారులకు ఎంతగానో ఉపయోగపడే పాలసీతలీకరణ కేంద్రాన్ని మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారు మరియు మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు లాభదాయకమైన పాలు మార్కెట్‌కు చేరేలా చేయడమే ఈ కేంద్ర స్థాపన లక్ష్యమని తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు సకాలంలో న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, డైరీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తి దారులకు పాల క్యాన్ లను ఎమ్మెల్యే డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు బచ్చన్నపేట మండలంలోని పాల ఉత్పత్తిదారులకు మేలైన అవకాశాలు అందుబాటులోకి రానున్నాయని, రైతులకు ఫాలోస్పత్రిదారులకు కావాల్సిన సహాయ సహకార లను తమ వంతు బాధ్యతగా అందజేస్తామని ఈ సందర్భంగా ప్రముఖులు అధికారులు మాట్లాడుతూ తెలిపారు. ఇది ఇలా ఉండగా మరోవైపు జనగాం జిల్లా కేంద్రంలో విజయ డైరీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో కూడా ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి పాల్గొని రైతులకు అన్ని విధాలుగా తోడుగా ఉంటామని భరోసా కల్పించారు

# ఈ నెల 22 నుండి యాదగిరిగుట్టలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

**22 నుండి అక్టోబర్ 2 వరకు నవరాత్రి ఉత్సవాలు**

**అక్టోబర్ 2న ప్రధానాలయం ఎదుట శమి పూజ**



యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఈ నెల 22 నుండి అక్టోబర్ 2 వరకు.. తొమ్మిది రోజుల పాటు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వెంకటరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొండపైన అనుబంధ ఆలయమైన పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి(శివాలయం) క్షేత్రంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా.. శివాలయంలో నిత్యం భక్తులచే నిర్వహించే 'రుద్రహోమం' ను ఈ నెల 22 నుండి అక్టోబర్ 2 వరకు తాత్కాలికంగా రద్దు చేయనున్నట్లు వెల్లడించారు. ఇక అక్టోబర్ 2న దసరా పండుగను పురస్కరించుకుని ప్రధానాలయ తూర్పు రాజగోపురం ఎదుట శమిపూజ జరపనున్నట్లు తెలిపారు. ఇక ఈ నెల 22 నుండి అక్టోబర్ 2 వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహించే నవరాత్రి పూజల్లో పాల్గొనే భక్తుల కోసం టికెట్ ధరను రూ.1,116 గా నిర్ణయించామని, టికెట్ పై తొమ్మిది రోజుల పాటు దంపతులిద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే సప్తశతి పారాయణం, లక్షకుంకుమార్చన టికెట్ల ధర రూ.116 గా నిర్ణయించామని, ఈ టికెట్ ఒక్క రోజుకు మాత్రమే పరిమితం అవుతుందని పేర్కొన్నారు.

# విద్యతో పాటు క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



యాదగిరిగుట్ట : విద్యతో పాటు క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. మోటకొండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఖోఖో టోర్నమెంట్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే యువతలో దాగి ఉన్న టాలెంట్ ను వెలికితీయడం కోసం ప్రభుత్వం ఇటీవల సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహించిందని తెలిపారు. గ్రామీణ యువతలోని నైపుణ్యాన్ని బయటకు తీసి క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఎంతో టాలెంట్ ఉన్నా అవకాశాలు లభించక, టాలెంట్ నిరూపించుకోవడానికి సరైన వేదిక అందక ఎంతో మంది గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఎన్నో ఇబ్బందులు ఎదిర్కొంటున్నారని, వీరిని ప్రోత్సహించి గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దడం కోసమే.. ప్రభుత్వం ప్రతి ఏటా సీఎం కప్ పేరుతో పోటీలు నిర్వహిస్తోందన్నారు. క్రీడాకారులకు ఎలాంటి సహాయం కావాలన్నా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, బీర్ల ఫౌండేషన్ తరఫున ఎలాంటి ఆర్థిక సాయం కావాలన్నా చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల.. గ్రామీణ యువతలో దాగి ఉన్న టాలెంట్ ను నిరూపించుకోవడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.

# లాల్ సలాం : మంత్రి ఉత్తమ్

**కమ్యూనిస్ట్ సిద్ధాంతం తెలంగాణలో మనుగడ సాగించాలని పిలుపునిచ్చిన మంత్రి ఉత్తమ్**

**కార్మికులు, భూమిలేని వారికి కమ్యూనిస్ట్ సిద్ధాంతం మనుగడ సాగించి, బలోపేతం కావాలి: ఉత్తమ్**

**సురవరం సుధాకర్ రెడ్డి జీవితకాల సేవను స్మరించుకున్న మంత్రి ఉత్తమ్**



**కోదాడ :** తెలంగాణలో కమ్యూనిస్ట్ సిద్ధాంతం మనుగడ సాగించి, బలోపేతం కావాలని సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం 'లాల్ సలాం' అంటూ పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు కార్మికులు, భూమిలేని పేదల కోసం పోరాడే ఒక శాశ్వత శక్తి అని, బలమైన వామపక్ష ఉద్యమాలు ఉంటేనే రాష్ట్ర భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుందని ఆయన వాదించారు. కోదాడలోని కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో సీనియర్ సీపీఐ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభలో ఆయన ప్రసంగిస్తూ, దివంగత నాయకుడి జీవితకాల సేవలను ప్రశంసించారు. ఆయన వారసత్వం స్ఫూర్తిని కొనసాగిస్తుందని చెప్పారు. ఇటీవల కన్నుమూసిన సీనియర్ కమ్యూనిస్ట్ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి స్మారకార్థం కోదాడలోని కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో జరిగిన సంతాప సభలో ఆయన ప్రసంగించారు. పార్టీ కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు, అభిమానులతో నిండిన సభను ఉద్దేశించి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బలమైన వామపక్ష వాణి లేకుండా తెలంగాణ ప్రజాస్వామ్యం అసంపూర్ణంగా ఉంటుందని అన్నారు. "కమ్యూనిస్టులు సిద్ధాంతపరంగా బలమైన వ్యక్తులు. వారు భూమి లేని వారి కోసం, కార్మికుల కోసం, గొంతు లేని వారి కోసం పోరాడుతారు. తెలంగాణకు ఆ బలం ఇంకా అవసరం," అని ఆయన అన్నారు. కమ్యూనిజం కేవలం గతానికి సంబంధించిన వారసత్వం కాదని, అది నిరంతర అవసరమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రం వేగవంతమైన పారిశ్రామిక వృద్ధి, పట్టణ విస్తరణ మరియు సాంకేతిక పురోగతిని చూసిందని, అయితే అనేక వర్గాలు ఇంకా వెలివేయబడ్డాయని ఆయన ఎత్తి చూపారు. వ్యవసాయ కూలీలు, రోజువారీ కూలీలు, చిన్న రైతులు మరియు భూమిలేని పేదలు ఇంకా గౌరవం మరియు సరసమైన అవకాశాల కోసం పోరాడుతున్నారని చెప్పారు. "ప్రభుత్వాలను జవాబుదారీగా ఉంచే ఉద్యమాల బలం లేకుండా, అసమానతలు మరింత పెరుగుతాయి. చరిత్రలో కమ్యూనిస్టులు ఆ పాత్రను పోషించారు. మన సమాజ సమతుల్యతకు వారి మనుగడ ముఖ్యం" అని ఆయన పేర్కొన్నారు. రాజకీయ స్థలం ఎల్లప్పుడూ ఎన్నికల ప్రయోజనాల కంటే సిద్ధాంతం మరియు సూత్రాలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకు తెరిచి ఉండాలని ఆయన వాదించారు. "రాజకీయాలు తరచుగా సంఖ్యలకు కుదించబడిన ఈ కాలంలో, కమ్యూనిస్టుల సిద్ధాంతబద్ధమైన నిబద్ధత ప్రత్యేకంగా నిలుస్తుంది. ఆ నిబద్ధతే వారిని అనివార్యం చేస్తుంది," అని ఆయన అన్నారు. సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులర్పిస్తూ, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయనను వామపక్ష ఉద్యమంలోని గొప్ప వ్యక్తులలో ఒకరిగా అభివర్ణించారు. కమ్యూనిస్ట్ పార్టీలు అక్షరాస్యత ప్రచారాలు, కర్మాగారాలలో కార్మిక ఉద్యమాలు మరియు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కార్మిక హక్కులను కాపాడిన యూనియన్ల స్థాపనకు కూడా దోహదపడ్డాయని ఆయన అన్నారు. "అధికారంలో లేనప్పటికీ, కమ్యూనిస్టులు మన రాష్ట్ర రాజకీయ దిశను రూపొందించారు. వారు ఒక అంతరాత్మగా పనిచేసి, బలహీనుల పట్ల ప్రభుత్వాల కర్తవ్యాలను నిరంతరం గుర్తు చేశారు" అని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, కమ్యూనిస్ట్ పార్టీలు విద్య, ఆరోగ్యం, వ్యవసాయ సంస్కరణలు మరియు లౌకికవాదంపై ప్రజల చర్చలకు తరచుగా మార్గనిర్దేశం చేశాయని మంత్రి పేర్కొన్నారు. వారి ప్రభావం, సమానత్వానికి సంబంధించిన ప్రశ్నలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధానంగా ఉండేలా చూసిందని ఆయన వాదించారు. ముందుకు చూస్తూ, తెలంగాణలో కమ్యూనిస్టుల ఉద్యమాన్ని పునరుద్ధరించి, పునరుత్తేజం చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

